
శ్రీ షిరిడీ సాయిబాబా హారతులు



కాకడ ఆరతి

(ఉదయము గం॥ 5-15లకు దీపము, అగరువత్తి పెట్టి వెన్న నివేదించి, 5 వత్తులతో ఆరతి యివ్వాలి.)

1. జోడునియా కర చరణి ఠేవిలా మాథా।
పరిసావీ వినంతీ మాఝీ - పండరీనాథా 1
అసోనసో భావ ఆలో - తుఝియా ఠాయా
కృపాదృష్టి పాహే మజకడే - సద్గురురాయా॥ 2
అఖండీత సావే ఐసే - వాటతే పాయీ।
సాండూనీ సంకోచ్‌ఠావ్ - థోడాసా దేయీ॥ 3
తుకాహ్మణే దేవా మాఝీ వేడీవాకుడీ।
నామేభవ పాశ్‌హాతి - ఆపుల్యాతోడీ॥ 4

భావము : 1. కరములు జోడించి నీ చరణములపై నా

శిరస్సుంచాను. ఓ పండరీనాథా! నావినతివిను. 2. నాకు భక్తి యున్నదో లేదో! నీదరి చేరాను. సద్గురు రాజా, నన్ను కృపాదృష్టితో చూడుము. 3. నీ అఖండ పాదసేవ కోరాను, సంకోచించక నీ హృదయంలో నాకు స్థానమిమ్ము. 4. తుకారాము వేడినట్లు నా నామస్మరణలోని లోపాలు మన్నించి నా భవపాశము (కర్మబంధము)ను తొలగించు.

2. ఉఠా పాండురంగా ప్రభాత-సమయో పాతలా।
వైష్ణవాంచా మేళా గరుడ-పారీ దాటలా॥ 1
గరుడపారా పాసుని మహా ద్వారా పర్యంత।
సురవరాంచీ మాందీ ఉభీ-జోడునియా హాత్॥ 2
శుకసనకాదిక నారద తుంబర-భక్తాంచ్యాకోటీ।
త్రిశూలఢమరూ ఘేఉనిఉభా-గిరిజేచా పతీ॥ 3
కలియుగీచా భక్తనామా- ఉభాకీర్తనీ।
పాఠీమాగే ఉభీడోలా-లావునియా జనీ॥ 4

భావము : 1. నిదురలే, ఓ పాండురంగా! ప్రభాత సమయమైనది. వైష్ణవబృందము గరుడ స్తంభమువద్ద నిలచినది. 2. గరుడ స్తంభమునుండి మహాద్వారము వరకు సురశ్రేష్ఠులు చేతులు జోడించి నీ దర్శనార్థము నిలచారు. 3. శుక, సనక, నారద తుంబురాది భక్తకోటి, త్రిశూలఢమరుధారి గిరిజాపతి, వేచియున్నారు. 4. కలియుగ భక్తవరుడు నామదేవు నిన్ను కీర్తిస్తున్నాడు, నీ పాదదాసి జనాబాయిగూడ నీ దర్శనం కోసం వేచియున్నది.

ఉఠా ఉఠా శ్రీసాయినాథ గురు చరణ కమలదావా।
ఆధివ్యాధి భవతాపవారునీ-తారా జడజీవా॥ 1
గేలీతుహ్మా సోడునియా భవ-తమరజనీ విలయా।
పరిహీ అజ్ఞానాసీ తుమచీ-భులవి యోగమాయా॥ 2
శక్తిన అహ్మా యత్కించిత్‌హీ- తిజలా సారాయా।
తుహ్మీచ్ తీతేం సారునిదావా-ముఖజనతారాయా॥ 3
భో సాయినాథ మహారాజ-భవతిమిరనాశక రవీ।
అజ్ఞానీ అహ్మీకితీ తవ-వర్ణావీ థోరవీ। 4
తీవర్ణితా భాగలే-బహువదని శేషవిధి కవీ।
సకృప హో ఉని మహిమా తుమచా-
తుహ్మీచ వదవావా ॥ఆధి॥ ఉఠా ॥ 5
భక్త మనీ సధ్భావధరుని జే-తుహ్మా అనుసరలే।
ధ్యాయాస్తవతే దర్శన తుమచే-ద్వారి ఉభేఠేలే॥ 6
ధ్యానస్థా తుహ్మాసపాహునీ-మన అముచేఘాలే॥
పరితద్వచనామృత ప్రాశాయా-తేఆతురఝూలే॥ 7
ఉఘడూని నేత్రకమలా- దీనబంధూ రమాకాంతా।
పాహిబా కృపాదృష్టీ- బాలకా జశీ మాతా॥ 8
రంజవీ మధురవాణీ- హరితాప సాయినాథా।
అహ్మీచ్ ఆపులే కరియాస్తవ తుజ - కష్టవితో దేవా॥ 9
సహనకరిశితే ఐకునిద్యావీ- భేట్ కృష్ణదావా॥
॥ఉఠా॥ అధి॥ 10

భావము : 1. లేలెమ్ము, ఓ సాయినాథ సద్గురూ! నీ చరణ కమల దర్శనమిమ్ము, జడబుద్ధిగల జీవులమైన మమ్ము

దారిద్ర్య, రోగాది తాపాలనుండి తరింపచేయి. 2. జన్మలనిచ్చే అజ్ఞానాంధకారము నిన్నంటలేదు. కాని అజ్ఞానులమైన మమ్ము నీ యోగమాయ సమ్మోహపరచినది. 3. దానిననుభవించే శక్తి మాకు కించిత్తు గూడ లేదు. నీ ముఖదర్శనమిచ్చి మమ్ము తరింపజేయి. 4. సూర్యసమానమైన నీ జ్ఞాన తేజముతో అజ్ఞానాంధకారమును పారద్రోలి, నీపై భక్తిని ప్రసాదించు, 5. బహు ముఖములుగల ఆదిశేషుడే వర్ణించలేని నీ మహిమను అజ్ఞానులమైన మేమేమి వర్ణించగలము? కృపతో నీ మహిమను నీవే ప్రకటించు 6. నీ సద్భక్తులు నిన్ను దర్శించుటకు ద్వారమువద్ద వేచియున్నారు. 7. ధ్యానస్థులైన మిమ్ము చూచి మా మనసు భ్రమించినది. మీ వచనామృతానికై ఆరాటపడు తున్నాము. 8. దీనబంధూ, లక్ష్మీపతీ, నీ నేత్ర కమలములు తెరచి మాతృవాత్సల్యముతో మమ్ము చూడు. 9. మధుర వచనములతో నీ బిడ్డల తాపము తీర్చు. మా కొఱకు నిన్ను కష్ట పెడుతున్నాము. 10. సహనముతో కృష్ణుడనైన నా మొరాలకించి నీ దర్శనము ప్రసాదించు.

4. ఉఠాపాండురంగా అతా- దర్శన ద్యాసకళా
ఝూలా అరుణోదయసరలీ- నీద్రేచీవేళా॥ 1
సంతసాధూ మునీ అవఘే- ఝూలేతీ గోళా
సోడా శేజే సుఖేఆతా- బహుత్యా ముఖకమలా ॥ 2
రంగమండపీ మహాద్వారీ ఝూలీసే దాటీ।
మన ఉతావీళ రూప-పహావయా దృష్టీ॥ 3
రాఈ రఖుమాబాయి తుహ్మా యే ఊ దాదయా

శేజే హాలవునీ జాగే-కరా దేవరాయా॥ 4
గరుడ హనుమంత ఉభే-పాహతీవాట్
స్వర్గీచే సురవర ఘేఉని-ఆలే బోభాట్॥ 5
ఝూలే ముక్తిద్వార్ లాభ్-ఝూలా రోకడా
విష్ణుదాస్ నామా ఉభా- ఘేఉని కాకడా॥ 6

భావము : 1. ఓ పాండురంగా! నిదురలేచి నీదివ్యకళలతో దర్శనమిమ్ము. అరుణోదయమైనది. నిదురలేచే సమయమై ది. 2. సాధుసంతుల బృందము వేచియున్నది. నిద్ర సుఖము డి నీ దివ్యదర్శనమిమ్ము. 3. ద్వారమండపమున వున్న మా మనస్సులు. మీదర్శనానికై ఉవ్విళ్ళూరుచున్నవి. 4. ఓ రాణి రుక్మిణీదేవి! నీవైనా దయతో రంగని మేల్కొల్పు. (రంగా!) నిద్రను పోగొట్టుకొని మేలుకో. దేవరాజా! గరుడ హనుమంతులు నీ దర్శనానికై వేచియున్నారు. 5. స్వర్గంలోని సురవరులు ఆరతి గొనివచ్చారు. విష్ణుదాసు, నామదేవు కాకడ ఆరతి చేపట్టి నిలిచారు.

5. ఘేఉనియా పంచారతీకరూం- బాబాసీ ఆరతీ
సాయిసీ ఆరతీ కరూం బాబాంసీ ఆరతీ 1
ఉఠా ఉఠా హో బాంధవ- ఓవాళూ హరమాధవ
సాయీరమాధవ ఓవాళూ హరమాధవ ॥ 2
కరూనియా స్థిరమన - పాహు గంభీర హేధ్యాన
సాయిచే హేధ్యాన - పాహూ గంభీర హేధ్యాన 3
కృష్ణనాథా దత్తసాయీ- జడోచిత్త తుఝే పాయీ
చిత బాబాసాయి- జడోచిత్త తుఝే పాయి 4

భావము : 1. బాబా మీకు పంచారతి చేస్తాము 2. బంధువులారా, లేచిరండి; సాయి రమాధవునికి ఆరతి చేద్దాము. 3. స్థిర మనస్సుతో ధ్యానము చేద్దాము. కృష్ణనాథా, దత్తా, సాయీ! మా జడచిత్తములు ఎల్లప్పుడూ నీ పాదాలపై నిలచుగాక!

6. కాకడ ఆరతీ కరీతో - సాయినాథ దేవా! 1
చిన్మయరూపదాఖవీఘేఉని- బాలకలఘుసేవ ॥కా॥ 2
కామక్రోధ మద మత్సరఅటుని-కాకడా కేలా
వైరాగ్యాచే తూప్ కాఢునీ మీతో బిజవీలా
సాయినాథ గురుభక్తి జ్వలనే-తోమీ పేటవిలా
తద్వృత్తీ జాళునీగురూనే- ప్రకాశ పాడియలా 3
ద్వైతతమా నాసూనీ మిళవీ- తత్స్వరూపజీవా।
చిన్మయరూప దాఖవీఘేఉని- బాలకలఘుసేవ ॥కా॥
భూ-ఖేచరవ్యాపునీ అవఘే- హృత్కమలీ రాహసీ
తోచిదత్తదేవతు శిరడీ-రాహుని పావసీ
రాహునియేథే అన్యత్రహి తూ భక్తాస్తవధావసీ॥ 4
నిరసునియా సంకట దాసా - అనుభవ దావిసీ
నకలేత్వల్లీలాహికోణ్యా- దేవావామానవా॥చి ॥కా॥ 5
త్వద్యశదుంధుభీనే సారే-అంబర్ హేకోందలే 6
సగుణమూర్తి పాహణ్యా ఆతుర- జన శిరడీ ఆలే 7
ప్రాశుని తద్వచనామృత అముచే-
దేహభాన్ హర పలే 8
సోడునియాదురభిమానమానస- త్వచ్చరణీవాహిలే 9
కృపాకరునియా సాయిమావులే-దాసపదరిఘ్యావా
॥చిన్మయ ॥కా॥ 10

భావము : 1. సాయినాథా, కాకడ ఆరతి చేసెదను. 2. ఈ బాలకుని చిన్ని సేవను గైకొని, నీచిన్మయరూప దర్శనమిమ్ము. 3. సహజముగ కామక్రోధాది ప్రవృత్తిగల మనస్సును మీ ఆరతికి వత్తిగా వైరాగ్యమనే నేతిలో తడిపి, సాయినాథుని పట్లనున్న గురుభక్తియనే జ్యోతిని వెలిగించాను; తదాకార వృత్తియనే వెలుగులో గురువు ప్రకాశించాడు. 4. ద్వైతమనే తమస్సు నశించి, జీవుడు తత్స్వరూపియైనాడు. 5. భూమి-ఆకాశములలోను, (జీవుల) హృదయ కమలంలోనూ నీవే వున్నావు. నీవు దత్తాత్రేయుడవు; శిరిడీలో వుంటూ (అందరినీ) ఆదరిస్తున్నావు. నీవిక్కడ వుండడంవలన యితర ప్రాంతాల నుండి భక్తులు నీకోసం పరుగున వస్తున్నారు. నీవు నీదాసుల కష్టాలు తొలగించి (దివ్యమైన) అనుభవాలిస్తున్నావు. ఈకలిలో నీవంటి మానవుడుగాని దేవతగాని మరొకరు లేరు. 6. నీ యశోతేజములు అనే దుందుభులు ఆకాశమంతటా మారుమ్రోగుతున్నాయి. 7. నీ సగుణమూర్తి దర్శనానికై దూరంనుండి భక్తులు శిరిడీ వచ్చారు. 8. నీ వచనామృతములో దేహభావాన్ని మరచారు. 9. దురభిమానము విడచి మనస్సులను నీచరణాలపై నిలిపారు. 10. దాసులైన మమ్మనుగ్రహించి ఆశ్రయమిమ్ము.

7. భక్తీచియా పోటీబోధ్-కాకడజ్యోతి 1
పంచప్రాణ జీవే భావే- ఓవాళూ ఆరతీ॥ 2
ఓవాళూ ఆరతీ మాఝూ-పండరీనాథా!
మఝూ సాయినాథా 3

దోన్హీ కరజోడూనీచరణీ-ఠేవిలా మాథా॥ 4
కాయమహిమా వర్ణూ అతా సాంగణే కితీ 5
కోటి బ్రహ్మ హత్య ముఖ- పహతా జాతీ॥ 6
రాయీ రఖుమాబాయీ ఉభ్యా-దోఘీ దోభాహీ
మాయూరపింఛచామరేఢాళితి- ఠాయిచాఠాయీ॥ 7
తుకాహ్మణే దీపఘేఉని- ఉన్మనీతశోభా॥
విఠేవరీ ఉభాదిసే-లావణ్యాగాభా॥ 8

భావం : 1. భక్తితో నిండిన హృదయంతో నీ ప్రభాత ఆరతి చేస్తున్నాను. 2. పంచప్రాణములతో వెల్గే జీవభావమే ఆరతిగా నీకు తిప్పుతున్నాను. 3. నా పండరినాథా, నీకు ఆరతి! నా సాయినాథా, (నీకు ఆరతి)!! 4. రెండు చేతులు జోడించి నా శిరస్సును నీ పాదములపై వుంచుతున్నాను. 5. నీ మహిమను చక్కగా నేనేమి వర్ణించగలను? 6. నీ ముఖదర్శనం వలన కోటిబ్రహ్మహత్యల పాపంగూడ నశిస్తుంది. 7. రాయీ, రుక్మాబాయి యిద్దరూ నెమలిపింఛము, చామరములతో నీకు యిరువైపులా నిలచి అన్నివైపులా వీస్తున్నారు.

8. ఉఠా సాధుసంత సాదా- అపులాలేహిత। 1
జాఈల్ జాఈల్ హోనరదేహో- మగకైచాభగవంత! 2
ఉఠోనియా పహాటే బాబా- ఉభా ఆసే విటే 3
చరణతయాచే గోమటేఅమృత-దృష్టీ అవలోకా
ఉఠా ఉఠా హోవేగేసీచలా జాఉం రాఉళాసీ 4
జలతిలపాతకాన్చ్యారాశీ-కాకాడ ఆరతిదేఖిలీయా 5
జాగేకరా రుక్మిణీవర- దేవ అహేనిజసురాన్త 6

వేగేలింబలోణ్ కరా-దృష్టీహో ఈల్ తయాసీ 7
ద్వారీభాజంత్రీ వాజతీ ఢోలుఢమామే గర్జతీ 8
హోతసెకాకడ ఆరతీమాఝ్యా-సద్గురురాయాచీ 9
సింహనాద శంకభేరి-ఆనందహోతో మహద్వారీ 10
కేశవరాజా విఠేవరీ నామా చరణ వందితో 11

భావం : 1. లే లేవండి సాధుసజ్జనులారా! మీ హితమును చేకూర్చుకొనండి. 2. ఈ దేహం త్వరలో నశించిపోతుంది. ఓ భగవంతుడా, ఆ తర్వాత (తరించడం) ఎలా? నాయనలారా, ఉదయమే లేచి, యిటుకపై నిలచినవాని (విఠలుని) పాదాలు దర్శించండి. అతని అమృత దృష్టిని చూడండి, 4. లే లెండి, త్వరగా ఆలయానికి పోదాము. 5. ఆ కాకడ ఆరతి గైకొంటే పాపాలు నశిస్తాయి. 6. ఓ రుక్మిణీవరా, నిదురలే! నీవే దేవతలందరికీ దేవుడవు. 7. త్వరగా దిష్టి తీయించుకో! లేకుంటే నీకు దృష్టి దోషం తగులుతుంది. 8. మహాద్వారంలో డోలు, భజంత్రీలు మ్రోగుతున్నాయి. 9. మా సద్గురు రాయునికి కాకడ ఆరతి జరుగుతున్నది. 10. శంఖాలు మహాద్వారం వద్ద సింహనాదం చేస్తూ ఆనందం కల్గిస్తున్నాయి. 11. కేశవుడైన విఠలుని పాదాలకు నామదేవుడు వందనము చేస్తున్నాడు.

9. సాయినాథ గురు మాఝే ఆయీ-
మజలాఠావ ద్యావా పాయీ
దత్తరాజ గురు మాఝే ఆయీ-
మజలాఠావ ద్యావా పాయీ (2 సార్లు)
శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహరాజ్‌కీ జై!

భావము : నాతల్లివైన సాయినాథ గురూ! నాకు నీ పాదములవద్ద ఆశ్రయమివ్వు, నాతల్లివైన దత్తరాజ గురూ! నాకు నీ పాదాలవద్ద ఆశ్రయమివ్వు.

10. ప్రభాత సమయీ నభా శుభరవి ప్రభా ఫాకలీ
స్మరే గురుసదా అశా సమయిత్యా ఛళే నాకలీ
హ్మణోని కరజోడునీ కరు అతా గురు ప్రార్థనా
సమర్థగురు సాయినాథ్ పురవీ మనోవాసనా 1
తమా నిరసి భానుహా గురుహి నాసి అజ్ఞానతా
పరంతు గురుచీ కరీ నరవిహీ కధీ సామ్యతా
పున్హా తిమిరజన్మ ఘే గురుకృపేని అజ్ఞాన నా
సమర్థగురు సాయినాథ్ పురవీ మనోవాసనా 2
రవి ప్రగట హో ఉని త్వరిత ఘాలవీ ఆలసా
తసా గురుహి సోడవీ సకల దుష్కృతీ లాలసా
హరోని అభిమానహీ జడవి తత్పదీ భావనా ॥స॥ 3
గురూసి ఉపమా దిసే విధిహరీ హరాచీ వుణీ
కుఠోని మగ్ హేఇతీ కవనియా ఉగీ పాహుణీ
తురీఖచ ఉపమా తులాబరవి శోభతే సజ్జనా ॥స॥ 4
సమాధి ఉతరో నియా గురు చలా మశీదీ కడే
త్వదీయ వచనోక్తితీ మధుర వారితీ సాకడే
అజాతరిపు సద్గురో అఖిల పాతకా భంజనా ॥స॥ 5
ఆహో సుసమయా సియా గురు ఉఠోనియాబై సలే
విలోకుని పదాశ్రితా తదియ ఆపదే నాసిలే
అసా సుహోత కారియా జగతికోణీహి అన్యనా ॥స॥ 6

అసే బహూత శాహణా పరినజ్యా గురూచీ కృపా
నతత్స్వహిత త్యాకళే కరితసే రికామ్యా గపా
జరీ గురుపదా ధరీసుదృఢ భక్తినేతోమనా ॥స॥ 7
గురో వినతిమీ కరీ హృదయమందిరీ యాబసా
సమస్త జగ్హే గురు స్వరోపచీ ఠసో మానసా
కరో సతత సత్కృతీ మతిహిదే జగత్పావనా ॥స॥ 8

భావము : 1. ప్రభాత సమయంలో ఆకాశంలో శుభమైన రవితేజము వెలుగుతున్నది. ఈ సమయంలో గురువును స్మరించేవారిని కలి ఎన్నడూ భాదించదు. కనుక చేతులు జోడించి గురువును ప్రార్థిస్తాను ; సమర్థ గురువు సాయినాథా! నా మనోవాంఛలీడేర్చు. 2. సూర్యుడు చీకట్లను పారద్రోలినట్లు గురువు అజ్ఞానాన్ని పారద్రోలుతాడు; కాని గురువుతో రవిని పోల్చడం సరిగాదు. చీకటి మరలా వస్తుంది గాని గురు కృపవలన పారద్రోలబడిన అజ్ఞానం మరిరాదు కనుక...3. ఉదయించిన రవి, అలసటను వెంటనే పోగొడతాడు. అలానే దుష్కార్యాలపై వ్యామోహాన్ని గురువు పోగొడతాడు. అభిమానాన్ని నశింపజేసి మన హృదయాన్ని ఆయన పాదాలయందు స్థిరపరుస్తాడు, కనుక...4. గురువుతో బ్రహ్మ, హరి, హరులను పోల్చడం తగదు; ఇంక పోల్చదగిన వారింకెవరున్నారు? (సాయీ!) నీకు నీవే సాటియని మహనీయులు కీర్తిస్తున్నారు. కనుక...5. ఓగురూ! నీవు సమాధినుండి దిగి మశీదుకు వచ్చి మధురములైన నీ మాటలతో (మా) కష్టాలు నివారించు- శత్రువులేలేని ఓ

సద్గురూ, (మా) పాతకాలన్నింటినీ పారద్రోలు. 6. గురువులేచి కూర్చున్నారు. ఆహా! యిదెంత మంచి సమయం! ఆయన తన పాదాలను ఆశ్రయించినవారిని చూచి వారి ఆపదలను నాశనం చేస్తారు. ఇలా మేలు చేసేవారు యీ జగత్తులో యింకెవరున్నారు? కనుక... 7. ఎంత తెలివిగలవారైనా, అతడు గురు కృపను పొందనంతవరకూ అతడి జీవితమే వ్యర్థం. (కారణం) అతడు గురు పాదములను దృఢ భక్తితో మనసులో ధరించకుంటే తనకు తాను ఎలాటి శ్రేయస్సునూ సాధించుకోలేడు. 8. ఓ గురూ! నా విన్నపం చేసుకుంటున్నాను; నా హృదయ మందిరంలోకి వచ్చి కూర్చోండి. ఈ సమస్త జగత్తూ గురుని స్వరూపమన్న భావం నా మనస్సును హత్తుకునేలా చేయండి. ఎల్లప్పుడూ జగత్పావనములైన సత్కార్యాలే చేసే మనస్సును నాకు అనుగ్రహించండి. కనుక...

(స్రగ్ధరా) ప్రేమేయా అష్టకాశీ పఢుని గురువరా-
ప్రార్థితీ జే ప్రభాతి
త్యాచే చిత్తాసి దేతో అఖిల హరునియా-
భ్రాంతి మీ నిత్యశాన్తి ॥
ఐసేహే సాయినాథే కథుని సుచవిలే-- జేవి యా బాలకాశీ।
తేవీత్యా కృష్ణపాయీ నముని సవినయే- అర్పితో అష్టకాశీ ॥

భావము : ఈ బాలకుడైన కృష్ణుడు యీ అష్టకం వ్రాసి సవినయంగా ఆయన పాదాలకు సమర్పించినపుడు సాయి, 'ఈ అష్టకం ప్రేమతో చదివి గురువు నెవరు ప్రభాత సమయంలో

ప్రార్థిస్తారో అట్టివారి చిత్తంనుండి భ్రాంతులన్నింటినీ హరించివేసి నిత్యమైన శాంతిని ప్రసాదిస్తాను' అని తెల్పారు.

11. సాయి రహమ్ నజర్ కరనా,
బచ్చోంకా పాలన కరనా
జానా తుమనే జగత్పసారా,
సబహీ ఝూట్ జమానా ॥జా॥ ॥సా॥
మై అంధాహూ బందా ఆపకా,
ముఝుసే ప్రభుదిఖలానా ॥మై॥ ॥సా॥
దాసగణు కహే అబ్ క్యా బోలూ,
థక్‌గయి మేరీ రసనా ॥దా॥ ॥సా॥

భావము : 'ఓ సాయీ! మీరు (మాపై) కృపాదృష్టి నుంచాలి; ఈ బిడ్డలను పాలించాలి. ఓ జగద్వ్యాపకా! ఈ ప్రపంచమంతా అసత్యమని మీకు తెలుసు నేను అజ్ఞానాంధుడను; మీ బానిసను; మీరే నాకు ప్రభు దర్శనం చేయించాలి. ఇంకేమి చెప్పగలను? నా నాల్క మూగవోయింది' అంటున్నాడు యీ దాసగణు.

12. రహమ్ నజర్‌కరో, అబ్ మోరే సాయీ
తుమబీన నహీ ముఝే మాబాప్ భాయీ ॥రహమ్॥
మై అంధాహూ బందా తుహ్మారా ॥ మై ॥
మైన జానూ, (2) అల్లా ఇలాహీ ॥ రహమ్ ॥
ఖాలీజమానా, మైనే గమాయా (2)
సాథీ ఆఖరికా (2) కియానకోయీ ॥ రహమ్ ॥
అప్నే మస్జిద్‌కా ఝాడూ గనూ హై,
మాలిక్ హమారే (2) తుమ్ బాబాసాయి ॥ రహమ్ ॥

భావము : ఓ నా సాయీ! ఇప్పుడే నాకు నీ కృపా దృష్టి ప్రసాదించు. నీవుగాక నాకు తండ్రిగాని, సోదరుడు గాని వేరెవ్వరూ లేరు. నేను అజ్ఞానాంధుడను. నీ బానిసను. 'అల్లాహా' (దైవము) - 'ఇలాహీ (సత్యము) ఏమీ నాకు తెలియవు. నా(జీవిత) సమయమంతా వ్యర్థపరచుకొన్నాను. నేను (నిన్ను దప్ప) వేరెవరినీ చివరితోడుగా చేసుకోలేదు. ఈ(దాస)గణు మీ మశీదు చిమ్మే చీపురు మాత్రమే, ఓ సాయి, నీవే నా యజమానివి.

13. తుజకాయదే ఊ సావళ్యా మీ ఖాయాతరీయో ॥తుజ॥
మీదుబళి బటిక నామ్యాచీ జాణ శ్రీహరి ॥మీ॥
ఉచ్ఛిష్ట తులా దేణేహి గోష్ట నాబరియో ॥ఉచ్ఛి॥
తూ జగన్నాథ్ తుజదే ఊ కశీరే భాకరి ॥తూ॥
నకో అంత మదీయపాహూ సఖ్యా భగవంతా, శ్రీకాంతా
మధ్యాహ్న రాత్రి ఉలటోని గేలిహి అత - అణుచిత్తా
(జ)హో ఈల్ తురుఝారే కాకడ కీ రాడుభాతరియో
॥జహో॥
అణతీల్ భక్త నైవేద్యహి నానాపరీ. ॥అణ॥తుజ॥

భావము : ఓ నల్లనయ్యా! తినడానికి నీకు నేనేమివ్వ గలను? ఓ శ్రీహరీ, నేను శక్తిలేని బానిసనని నీకు తెలుసు. ఎంగిలిదైన యీ సంకటి నీకు యివ్వడం తగదు. నీవో (సాక్షాత్తు) జగన్నాథుడవు. నీకు కేవలం ఈ రొట్టెముక్క ఏమని సమర్పించేది? ఓ భగవంతుడా, శ్రీకాంతుడా, అర్థరాత్రి గడచిపోయి కాకడ ఆరతి జరిగే సమయంగూడా అవుతున్నది (ఇక) భక్తులందరూ నీకు అనేకమైన నైవేద్యాలు సమర్పిస్తారు.

14. శ్రీ సద్గురు బాబాసాయి ॥శ్రీ॥
తుజవాచుని ఆశ్రయ నాహీ భూతలీ ॥తుజ॥
మీ పాపిపతిత ధీమందా ॥మీ॥
తారణే మలా గురునాథా ఝుడకరీ ॥తార॥
తూ శాంతి క్షమేచా మేరూ ॥తూ॥
తూ భవార్ణ వీచేతారూ గురువరా ॥తూభ॥
గురువరా మజసీ పామరా, అతా ఉద్ధరా.
త్వరితలవలాహీ ॥త్వరి॥
మీ బుడతో భవభయడోహీ ఉద్ధరా(మీబు)
॥శ్రీసద్గురు॥

భావము : శ్రీసద్గురు సాయిబాబా, నాకీ భూమిమీద నీవుగాక వేరెవ్వరూ ఆశ్రయంలేరు; నేను పాపిని, మందబుద్ధిని! నన్ను తరింపజేయడానికి జాగు చేయవద్దు. శాంతి క్షమలలో మీరు మేరువువంటివారు, నన్ను భవసాగరం నుండి తరింపజేయి. ఓ గురువరా! పామరుడైన నన్ను యిప్పుడే తృటిలో ఉద్ధరించు; భవభయమనే బావిలో మునుగుతున్న నన్నిపుడే రక్షించు!

(కాకడ ఆరతి కార్యక్రమము సమాప్తము)

శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ మహరాజ్‌కీ జై!

(పుష్పములు చల్లవలెను)

రాజాధిరాజ యోగిరాజ పరబ్రహ్మ శ్రీ సాయినాథ్ మహరాజ్

శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహరాజ్‌కీ జై!

మధ్యాహ్న ఆరతి

(మధ్యాహ్నం 12 గం॥లకు ధూపదీప నైవేద్యానంతరము
5 వత్తులతో ఆరతి యివ్వాలి)

1 ఘేవునియా పంచారతీకరూఀ - బాబాన్సీ ఆరతీ
సాయిసీ ఆరతీ - కరూఀబాబాఀ 1
ఉఠాఉఠాహో బాన్ధవ - ఓవాళూ హో రమాధవ
సాయీ ర మాధవ - ఓవాళూ హో రమాధవ॥ 2
కరూనీయా స్థిర మన - పాహు గంభీర హే ధ్యాన
సాయిచే హే ధ్యాన - పాహు గంభీర హే ధ్యాన 3
కృష్ణనాథా దత్తసాయీ - జడో చిత్త తుఝెపాయీ
దత్త బాబాసాయి - జడో చిత్త తుఝె పాయీ 4

భావము : 1. బాబా సాయీ, మీకు పంచారతి చేయుదుము. 2. బంధువులారా, లేలెండు! సాయి మాధవునికి ఆరతి చేయుదుము. 3. స్థిర మనస్సుతో ధ్యానము సలుపుదుము. 4. ఓ కృష్ణనాథా, దత్తా, సాయీ! మా చిత్తములు ఎల్లప్పుడు మీ పాదారవిందములపై నిలచునట్లు చేయుండి.

2. ఆరతి సాయిబాబా। సౌఖ్యదాతార జీవా। 1
చరణరజతాలీ। ద్యావాదాసావిసావా, భక్తంవిసావా 2
జాళూనియా అనంగ। స్వస్వరూపీరాహే దంగ 3
ముముక్ష జన దావీ। నిజడోళా శ్రీరంగ॥డో॥ఆ॥ 4

జయా మనీ జైసా భావ। తయా తైసా అనుభవ॥ 5
దావిసి దయాఘనా। ఐసీ తురీఝ హీ మావ 6
॥తురీఝ॥ ఆ ॥
తుమచే నామా ధ్యాతా। హరే సంస్కృతి వ్యథా॥ 7
అగాధ తవ కరణీ। మార్గ దావిసీ అనాథా
॥దావి॥ ॥ఆ॥ 8
కలియుగీ అవతార। సగుణ బ్రహ్మ సచార 9
అవతీర్ణ ఝూలాసే। స్వామీ దత్తదిగంబర ॥దు॥ఆ॥ 10
అఠాదివసా గురువారీ। భక్త కరీతి వారీ 11
ప్రభుపద పహానయా। భవభయ నివారీ ॥భ॥ఆ॥ 12
మాఝూ నిజద్రవ్యఠేవ। తవ చరణరజ సేవా 13
మాగణే హేచిఆతా। తుహ్మా దేవాధిదేవా ॥దే॥ఆ॥ 14
ఇచ్ఛితా దీనచాతక। నిర్మలతోయ నిజసూఖ॥ 15
పాజావే మాధవాయా సంభాళ అపుళీభాక
॥అపు॥ ॥ఆ॥ 16

భావము: 1.సాయిబాబా, మీకు ఆరతి. మీరు జీవులకు సౌఖ్యదాతలు. 2. మీ దాసులు, భక్తులు అయిన మాకు మీ పాద ధూళిలో స్థానం ప్రసాదించండి. 3. మీరు కాముని దహించి వేసారు, స్వ స్వరూపం (ఆత్మస్థితి)లో నిలచారు. 4. ముముక్షు జనులకు మీరు దర్శనమిస్తారు. 5. మీరు ఎవరి భావమెలావుంటే వారికలా అనుభవమిస్తున్నారు. 6. దయా ఘనా! ఇదే మీ విధానము. 7. మీ నామాన్ని ధ్యానిస్తే యీ సంసార వ్యధ నశిస్తుంది. 8. మీ చేతలు అగాధములు; మీరు అనాథలకు

మార్గంచూపుతారు. 9. మీరు సాక్షాత్తూ యీ కలియుగంలో అవతరించిన సగుణ బ్రహ్మము. 10. దత్తదిగంబరుడే మీరుగ అవతరించారు. 11, 12. ప్రతి 8వ రోజైన గురువారం, భవభయాన్ని నివారించే మీపాదాల దర్శనానికై భక్తులు నియమంగా వస్తున్నారు. 13. మీ చరణరజమే నా నిజమైన పెన్నిధి. 14. దేవాధిదేవా! మేమిపుడు మీకు చేసే విన్నపమిదే. 15, 16. మాధవుడనే యీ చాతకం కోరుతున్న ఈ ఆత్మ సుఖమనే నిర్మలమైన నీరు త్రాగించి మీమాట నిలుపుకోండి!

3. జయదేవ జయదేవ దత్తా అవధూతా!
ఓ సాయీ అవధూతా। 1
జోడుని కర తవ చరణీ ఠేవీతో మాథా।
జయదేవ జయదేవ। 2
అవతరసీ తూ యేతా ధర్మాన్‌తే గ్లానీ। 3
నాస్తికా నాహీ తూ లావిసి నిజభజనీ। 4
దావిసి నానాలీలా అసంఖ్య రూపానీ। 5
హరిసీ దీనాన్‌చే తూ సంకట దినరజనీ ॥జయ॥ 6
యవన స్వరూపి ఏక్యాదర్శన త్వాడిధలే। 7
సంశయ నిరసునియా తద్వైతా ఘాలవిలే। 8
గోపీచందా మందా త్వాన్‌చీ ఉద్ధరిలో 9
మోమినవంశీ జన్మని లోకా తారియలే ॥ జయ ॥ 10
భేదనతత్త్వీ హిందూ యవనాన్‌చా కాహీ। 11
దావాయాసీ ఝూలా పునరపి నరదేహా। 12
పాహసి ప్రేమానేన్‌తూ హిందూ యవనాహి 13

దావిసి ఆత్మత్వానే వ్యాపక్ హో సాయీ ॥ జయ ॥ 14
దేవా సాయినాథా త్వత్పదనత హ్వావే। 15
పరమాయా మోహిత జనమోచన ఝుణిహ్వావే। 16
త్వత్కృపయా సకలాన్‌చే సంకట నిరసావే 17
దేశిల తరిదే త్వద్యశ కృష్ణనేగావే ॥ జయ ॥ 18

భావము : ఓ దత్తావధూతా, సాయి అవధూతా, దేవా, మీకు జయము, జయము. 2. నాచేతులు జోడించి, నాతల మీ చరణాలపై వంచుతున్నాను. దేవా, మీకు జయము! 3. ధర్మానికి గ్లాని కల్గినప్పుడు మీరు అవతరిస్తారు. నాస్తికులను గూడ మీ భజనలోకి ఆకర్షిస్తున్నారు. 5. అసంఖ్యాకమైన రూపాలలో (రీతులలో) మీరే ఎన్నో లీలలు చూపుతున్నారు. 6. అహర్నిశలూ మీరు దీనుల సంకటాలను హరిస్తున్నారు. (మీకు జయము). 7.. మీరు ఒక్కొక్కసారి యవనుని (ముస్లిం)లా కన్పిస్తారు. 8. (ఆవిధంగా) హిందూ-ముస్లిం అనే (భేద) భావాన్ని, సంశయాన్ని తొలగిస్తున్నారు. 9. గోపీచందుడనే మందబుద్ధినిగూడ ఉద్ధరించారు. 10. మోమిన్ వంశంలో పుట్టి లోకాన్ని తరింపచేసారు. 11, 12. హిందూ - ముస్లిం అనే భేదమేలేదని చూపడానికే మీరు మరలా నరదేహం ధరించారు. 13. (మీరు) హిందువులను, యవను (ముస్లిం)లనూ ప్రేమతోచూచి 14. వారందరిలో ఆత్మయే వ్యాపించి యున్నదని మాచేత దర్శింపచేసారు (జయము...) 15. దేవా, సాయినాథా, మీ పాదాలకు నమస్కరిస్తున్నాను. 16. దైవమాయచేత

మోహితులైన జనానికి విమోచన కలిగించండి. 17. మీరు కృపతో (మా) సంకటాలు నివారించండి. 18. మీ యశస్సును గానంచేసే శక్తిని (యీ) కృష్ణునికి ప్రసాదించండి.

4. శిరిడీ మాఝే పండరపుర - సాయిబాబా రమావర,
బాబా రమావర - సాయిబాబా రమావర 1
శుద్ధ భక్తి చంద్రభాగా - భావ పుండలీక జాగా
పుండలీక జాగా - భావ పుండలీక జాగా 2
యాహో యాహో అవఘే జన - కరూబాబాన్సీ వందన
సాయీసీ వందన కరూ - బాబాన్సీ వందన 3
గణూహ్మణే బాబా సాయీ - దావపావ మాఝే ఆఈ
పావమాఝేఆఈ - దావపావ మాఝే ఆయీ. 4

భావము : శిరిడీయే నాకు పండరిపురము; సాయి బాబాయే (నాకు) రమావరుడు (విఠలుడు) 2. శుద్ధమైన భక్తియే చంద్రభాగానది, భక్తియే పుండలీకుని నివాసము. 3. రండి, అందరూ రండి! బాబాకు వందనము చేయండి. 4. గణూ చెబుతున్నాడు - 'సాయిబాబా, నాతల్లీ! నన్ను కాపాడగ పరుగున రావయ్యా! అని.

(కర్పూరము వెలిగించి)

5. ఘాలీన లోటాంగణ, వందీన చరణ, 1
డోల్యాని పాహీన రూప తుఝే, 2
ప్రేమే ఆలింగన. ఆనందే పూజీన్. 3
భావే ఓ వాళిన హ్మణే నామా! 4

త్వమేవ మాతా చ పితా త్వమేవ
త్వమేవ బంధుశ్చ సఖా త్వమేవ!
త్వమేవ విద్యా ద్రవిణం త్వమేవ
త్వమేవ సర్వం మమ దేవదేవ।
కాయేన వాచా మనసేంద్రియైర్వా
బుద్ధ్యాత్మనా వా ప్రకృతి స్వభావాత్॥ 5
కరోమి యద్యత్సకలం పరస్మై
నారాయాణాయేతి సమర్పయామి॥ 6
అచ్యుతం కేశవం రామనారాయణం,
కృష్ణదామోదరం వాసుదేవం హరిం,
శ్రీధరం మాధవం గోపికావల్లభం,
జానకీనాయకం రామచంద్రం భజే॥ 7

భావము : 1 '(మీకు) సాష్టాంగ నమస్కారము; మీ చరణాలకు వందనం చేస్తాను. 2. మీ రూపాన్నే కన్నులారా చూస్తాను. 3. ప్రేమతో ఆలింగనము ఆనందంగా పూజ చేస్తాను. 4. భక్తితో ఆరతి చేస్తాను' అని నామదేవుడంటు న్నాడు. 5. నీవే తల్లి, తండ్రి, బంధువు, సఖుడవు; నీవే విద్య నీవే ధనము. 6. శరీరము, వాక్కు, మనస్సు, యింద్రియా లతోగాని, బుద్ధి - ఆత్మలతోగాని, ప్రకృతి సిద్ధమైన స్వభావంవలనగాని ఏమేమి చేస్తానో అదంతా ఆ పరమాత్మయైన నారాయణునికే సమర్పిస్తున్నాను. 7. 'అచ్యుత' మొ॥న నామాలుగల పరమాత్ముడైన మిమ్మే భజిస్తున్నాను.

6. హరేరామ హరేరామ రామరామ హరేహరే।
హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణకృష్ణ హరేహరే।
హరిః ఓం గురుదేవదత్త

7. హరిః ఓం యజ్ఞేన యజ్ఞమయజంత దేవాస్తానిధర్మాణి
ప్రథమాన్యాసన్ తేహనాకం మహిమానః సచంత
యత్రపూర్వే సాధ్యాస్సంతి దేవాః॥
ఓం రాజాధిరాజాయ ప్రసహ్యసాహినే।
నమోనయంవై శ్రవణాయ కుర్మహే।
సమేకామాన్ కామకామాయ మహ్యం।
కామేశ్వరో వైశ్రవణోదదాతు।
కుబేరాయ వైశ్రవణాయ, మహారాజాయ నమః
ఓం స్వస్తి సామ్రాజ్యం భోజ్యం.
స్వారాజ్యం వైరాజ్యం పారమేష్ట్యం రాజ్యం
మాహారాజ్య మాధిపత్యమయం సమంతపర్యా।
ఈశ్యా స్సార్వభౌమ స్సార్వాయుష అన్
తదాపధార్థాత్ పృధివ్యై సముద్రపర్యం తా।
ఏకరాళ్ళితి తదప్యేష శ్లోకోఒ భిగీతో మరుతః
పరివేష్టారో మరుత్తస్యావసన్ గృహే॥
అవిక్షితస్య కామప్రేర్ విశ్వేదేవాః సభాసద

శ్రీ నారాయణ వాసుదేవ
సచ్చిదానంద సద్గురు సాయినాథ్
మహరాజ్‌కీ జై!

8. అనంతా తులాతే కసేరే స్తవావే
అనంతా తులాతే కసేరే నమావే
అనంతా ముఖాచా శిణే శేషగాతా
నమస్కార సాష్టాంగ శ్రీ సాయినాథా॥ 1
స్మరావే మనీ త్వత్పదా నిత్యభావే
ఉరావే తరీ భక్తి సాఠీ స్వభావే
తరావే జగా తారునీ మాయతాతా ।న॥ 2
వసే జో సదా దావయా సంతలీలా
దిసే అజ్ఞ లోకా పరీ జో జనాలా
పరీ అంతరీ జ్ఞాన కైవల్యదాతా ॥న॥ 3
భరాలాధలా జన్మ హా మానవాచా
నరాసార్థకా సాధనీభూత సాచా
ధరూసాయి ప్రేమగళయా అహంతా ॥న॥ 4
ధరావే కరీసాన అల్పజ్ఞ బాలా
కరావే అహ్మాధన్య చుంబోనిగాలా
ముఖీ ఘాల ప్రేమే ఖరా గ్రాన ఆతా ॥న॥ 5
సురాదీక జ్యాంచ్యా పదా వందితాతీ
సుకాదీక జాతే సమానత్వ దేతీ
ప్రయాగాది తీర్థే పదీ నమ్రహోతా ॥న॥ 6
తుఝ్యా జ్యా పదా పాహతా గోపబాలీ
సదారంగలీ చిత్స్వరూపీ మిళాలీ
కరీ రాసక్రీడా సవే కృష్ణనాథా ॥న॥ 7
తులా మాగతో మాగణే ఏకథ్యావే

కరాజోడితో దీన అత్యంతభావే
భవీ మోహనీరాజ హో తారి ఆతా
నమస్కార సాష్టాంగ శ్రీ సాయినాథా ॥న॥ 8

భావము : 1. ఓ అనంతా, మిమ్ము నేనెలా స్తుతించగలను? ఎలా నమస్కరించగలను? అనంతుడే అన్నిముఖాలతో మిమ్ము గురించి గానంచేసి అలసిపోయాడు. శ్రీసాయినాథా! మీకు సాష్టాంగ నమస్కారము. 2. నిత్యమూ భక్తితో మీ పాదాలు ధ్యానిస్తాను. అపుడు నా మనసులో భక్తి స్థిరమవుతుంది. అపుడు మాయనుండి, సంసారం నుండీ తరిస్తాను. 3. సత్పురుషులకు లీలలు చూపుతూ అజ్ఞులైన లౌకికులకు అజ్ఞునిలా కన్పిస్తున్నా, నిజానికి జ్ఞాన కైవల్య దాతలైన శ్రీసాయినాథా, మీకు సాష్టాంగ నమస్కారము. 4. ఈ మానవజన్మ లభించడం మంచిది. నిజానికి మానవులే జన్మ సార్థకతను సాధించగలరు. సాయిపై ప్రేమ వహించి అహంకారం నిర్మూలించుకోవచ్చు. 5. అల్పజ్ఞులము, బాలురమూ అయిన మా చేతులు పట్టుకోండి. మా చెక్కిళ్ళు ముద్దాడి మమ్ములను ధన్యులను చేయండి; మీ ప్రేమరసాన్ని మానోట త్రాగించండి. 6. ఎవరిపాదాలకు దేవాదులు నమస్కరిస్తారో, ప్రయాగాదితీర్థాలు ఎవరిపాదాలకు నమస్కరిస్తాయో అటువంటి శ్రీ సాయినాథా 7. ఏ పాదాలను చూచి గోపికలు మనసులో ధ్యానించి, ఏ కృష్ణునితో కలసి రాసక్రీడచేసి ఆ చిత్స్వరూపంలో కలసిపోయారో, అట్టి ఘుడవైన సాయినాథా! (మీకు సాష్టాంగ నమస్కారము).

8. 'మోహింపచేసే యీ భవసాగరాన్ని యిప్పుడే దాటించు. 'ఓ రాజా!' అని అత్యంత దీనభావంతో చేతులు జోడించి (శ్రీ) సాయినాథునికి నమస్కరిస్తున్నాను.

9. ఐసా యేఈబా! సాయిదిగంబరా!
అక్షయరూపా అవతారా! సర్వహీ వ్యాపకతూ! 1
శృతిసారా - అనసూయా త్రికుమారా!
మహారాజే ఈబా ॥ఐసా॥ 2
కాశీస్నాన జప ప్రతిదివసీ కొల్హాపుర భిక్షేసీ
నిర్మల నదితుంగా॥
జలప్రాసీ! నిద్రామాహుర దేశీ ॥ఐసా॥ 3
ఝోళిలోంబతసే వామకరీ! త్రిశూలఢమరూధారీ।
భక్తావరద సదా సుఖకారీ - దేశిల ముక్తీచారీ ॥ఐ॥ 4
సాయిపాదుకా జపమాలా! కమండలూ మృగఛాలా
ధారణకరిశీబా! నాగజటా - ముకుటశోభతోమాథా
॥ఐ॥ 5
తత్పర తుఝ్యాయా - జెధ్యానీ - అక్షయల్యాంచే సదనీ
లక్ష్మీవాసకరీ దినరజనీ - రక్షసిసంకటవారుని ॥ఐ॥ 6
యాపరిధ్యాన తుఝే - గురురాయా॥
దృశ్యకరీ నయనాయా
పూర్ణానంద సుఖే - హికాయా॥
లావిసి హరిగుణాయా
ఐసే యేఈబా॥ సాయిదిగంబరా.. మహారాజే ఈబా॥ 7

భావము : 1. సాయిదిగంబరా, అక్షయరూపా, అవతారా! ఇటురావయ్యా! నీవే సర్వవ్యాపివి, 2. శృతి (వేద)సారము,

అత్రి - అనసూయల కుమారుడవూ అయిన ఓ మహారాజా! ఇటు రావయ్యా! 3. నిత్యము కాశీలో స్నాన జపాలు, నిర్మలమైన తుంగ (నది)లో నీరు త్రాగడము, మాహుర పురంలో నిద్ర చేస్తావు, అటువంటి సాయి! యిటురండి. 4. ఎడమచేతికి జోలె, త్రిశూలము, ఢమరుకము ధరించి భక్తులకు వరాలు, ఎల్లప్పుడు సుఖమూ యిచ్చి ముక్తిని ముందుగా చాటుతావు. 5. కాళ్ళకు పాదుకలు, జపమాల, కమండలము, మృగచర్మమూ ధరిస్తావు. మీ తలపై మకుటంగా నాగజటయే శోభిస్తుంది. 6. తత్పరతతో మిమ్మెవరు ధ్యానిస్తారో వారియింట అక్షయమైన లక్ష్మి అహర్నిశలూ వాసం చేస్తుంది; మీరు వారి సంకటాలు హరిస్తారు. 7. గురురాజా! మిమ్ము ధ్యానంలో కళ్ళారా చూడ గలవారిని వారి గుణ గానం ద్వారా పూర్ణానంద సుఖంలో వారి శరీరాలు (గూడ) నిమగ్నమయ్యేలా మీరు చేస్తారు.

10. సదాసత్స్వరూపం చిదానందకందం
జగత్సంభవస్థాన సంహార హేతుమ్ ।
స్వభక్తేచ్ఛయా మానుషం దర్శయంతం.
నమామీశ్వరం సద్గురుం సాయినాథమ్ ॥ 1
భవధ్వాంత విధ్వంస మార్తాండమీడ్యం
మనోవాగతీతం మునిర్ ధ్యాన గమ్యమ్ ॥
జగద్వ్యాపకం నిర్మలం నిర్గుణం త్వాం ॥నమామి॥ 2
భవాంభోధి మగ్నార్దితానాం జనానాం
స్వపాదాశ్రితానాం స్వభక్తి ప్రియాణాం ।

సముద్ధారణార్థం కలౌ సంభవంతం ॥నమామి॥ 3
సదానింబవృక్షస్య మూలాధివాసాత్
సుధాస్రావిణం తిక్తమప్య ప్రియంతమ్
తరుం కల్పవృక్షాధికం సాధయంతం - ॥నమామి॥ 4
సదాకల్పవృక్షస్య తస్యాధిమూలే
భవద్భావ బుద్ధ్యా సపర్యాది సేవామ్
నృణాంకుర్వతాం భుక్తిముక్తిప్రదంతం ॥నమామి॥ 5
అనేకాశృతాతర్క్యలీలావిలాసైః
సమావిష్కృతేశాన భాస్వత్ప్రభావమ్ ।
అహంభావహీనం ప్రసన్నాత్మభావమ్ ॥నమామి॥ 6
సతాం విశ్రమారామమేవాభిరామం
సదాసజ్జనైస్సంస్తుతం సన్నమద్భిః
జనామోదదం భక్తభద్రప్రదంతం ॥నమామి॥ 7
అజన్మాద్యమేకం పరం బ్రహ్మసాక్షాత్
స్వయం సంభవం రామమేవావతీర్ణమ్
భవద్దర్శనాత్సంపునీతః ప్రభోఽహం ॥నమామి॥
శ్రీసాయీశ కృపానిధేఽఖిలనృణాం సర్వార్థసిద్ధిప్రద
యుష్మత్పాదరజః ప్రభావమతులం ధాతాపి వక్తాఽక్షమః
సద్భక్త్యాశ్శరణంకృతాంజలిపుట స్సంప్రాపితోఽస్మిప్రభో ।
శ్రీమత్సాయి పరేశ పాద కమలానాన్యచ్ఛరణ్యంమమ ॥ 9
సాయిరూపధర రాఘవోత్తమం
భక్తకామ విబుధద్రుమం ప్రభుమ్
మాయయోపహత చిత్తశుద్ధయే

చింతయామ్యహమహర్నిశం ముదా ॥ 10
శరత్సుధాంశు ప్రతిమ ప్రకాశం
కృపాతపత్రం తవసాయినాథ ।
త్వదీయ పాదాబ్జ సమాశ్రితానాం
స్వచ్ఛాయయా తాపమపాకరోతు ॥ 11
ఉపాసనా దైవత సాయినాథ ।
స్తవై ర్మయోపాసని నాస్తుత్వస్తమ్ ।
రమేన్మనోమే తవపాద యుగ్మే
భృంగో యదాబ్జే మకరంద లుబ్ధః ॥ 12
అనేకజన్మార్జిత పాప సంక్షయో
భవేద్భవత్పాద సరోజ దర్శనాత్ ।
క్షమస్వ సర్వానపరాధ పుంజకాన్,
ప్రసీద సాయీశ సద్గురో దయానిధే ॥ 13
శ్రీసాయినాథ చరణామృత పూర్ణచిత్తా
స్త్వత్పాద సేవనరతా స్సతతంచ భక్త్యా ।
సంసారజన్య దురితౌఘ వినిర్గలాస్తే
కైవల్యధామ పరమం సమవాప్నువంతి ॥ 14
స్తోత్రమేతత్పఠేద్భక్త్యా యోనర స్తన్మనాస్సదా ।
సద్గురో స్సాయినాథస్య కృపాపాత్రం భవేద్ధ్రువం ॥ 15

భావము : 1. సచ్చిదానంద స్వరూపుడవు, జగదుత్పత్తి సంహార హేతువవు. భక్తుల కోరిననుసరించి మానవ రూపంలో కన్పించువాడవు. అట్టి ఈశ్వరుడు, సద్గురువు అయిన శ్రీ సాయినాథునకు నమస్కరించుచున్నాను.

2. అజ్ఞానాంధకారమును నశింపజేయు సూర్యుడు మనో వాక్కుల కతీతుడు; మునులకు ధ్యానమున పొందదగినవాడు, జగద్వ్యాపకుడు, నిర్మలుడు, నిర్గుణుడు, ఈశ్వరుడు, సద్గురువూ అయిన శ్రీ సాయినాథునకు నమస్కరించు చున్నాను. 3. అజ్ఞాన సాగరములో మునుగుచున్న జనులను, తన పాదాలను భక్తిప్రీతులతో ఆశ్రయించిన వారిని ఉద్ధరించుటకు కలిలో అవతరించిన ఈశ్వరునకు నమస్కరించుచున్నాను. 4. సదా చేదురసమును స్రవించు వేపచెట్టు మూలంలో నివసించి, దానిని కల్పవృక్షముకంటే అధికమైన దానినిగా చేసిన ఈశ్వరునకు నమస్కరించుచున్నాను. 5. ఎల్లప్పుడూ అట్టి కల్పవృక్షమూలమున (లేక సృష్టిమూల మున) నిలిచి, స్వమాయచేత నరరూపము దాల్చి, సపర్యాది సేవలను చేయు నరులకు భక్తిముక్తులను ప్రసాదించు ఈశ్వరునికి నమస్కరించుచున్నాను. 6. ఎక్కడా విననట్టి, తర్కించ వీలుకానట్టి లీలావిలాసములతో అవతరించి, ప్రభావమున భాసించిననూ అహంభావరహితుడైన, కేవల ఆత్మభావమున ప్రసన్నుడుగా నుండు ఈశ్వరునకు నమస్కరించుచున్నాను. 7. మహాత్ములకు విశ్రాంతి స్థానమై, సజ్జనుల స్తుతి నమస్కారములందుకొనుచు, జనులకు సంతోషము కూర్చుచు భక్తులకు అభయమిచ్చుచున్న ఈశ్వరునకు నమస్కరించుచున్నాను. 8. జన్మాదులు లేనివాడు, అద్వితీయుడు, రామునివలె తన యిచ్ఛ చేతనే అవతరించిన సాక్షాత్పర బ్రహ్మమగు మీదర్శనముచేతనే

పవిత్రుడనైతిని. ప్రభూ! అట్టి ఈశ్వరుడగు సాయినాథునికి నమస్కరించుచున్నాను. 9. శ్రీ సాయీశా! కృపానిధీ! సర్వజనులకు చతుర్విధ పురుషార్థములను ప్రాప్తింప జేయుము. మీపాద ధూళియొక్క ప్రభావమును సృష్టికర్త గూడా వర్ణించలేడు. నేను సద్భక్తితో నమస్కరించి శరణు పొందితిని. ప్రభూ! నాకు శ్రీ సాయియనే పరేశుని పాద కమలములు తప్ప వేరు శరణులేదు. 10. శ్రీ సాయి రూపమును ధరించిన శ్రీరాముని, భక్తుల కోరికలను తీర్చుటలో కల్పవృక్షమైనవానిని, మాయా కలిత చిత్తమును శుద్ధిపొందించుకొనుటకు అహర్నిశలూ సంతోషముతో ధ్యానించెదను. 11. శరత్ చంద్రునివంటి ప్రకాశముగల ఓ సాయినాథా! మీపాదముల నాశ్రయించిన వారికి కృపతో ఆత్మానందము అను గొడుగునుపట్టి, సర్వవిధములైన పాపములనూ నివారించండి. 12. ఓ ఉపాసనా దైవమా! సాయినాథా! ఉపాసనినైన (లేక ఉపాసకుడనైన) నాచే మీరు స్తుతింపబడితిరి. మకరందమునందు ప్రీతిగల తుమ్మెద కమలమునందు నిలచినట్లు, నా మనస్సు సదా మీ పాదద్వయమందు రమించుగాక! 13. ఓ సాయీశా! గురూ, దయానిధీ! నీ పాదకమల దర్శనము చేత అనేక జన్మలనుండి ఆర్జింపబడిన పాపములు క్షయమగునట్లు కరుణింతురుగాక! 14. ఓ సాయినాథా! సతతము భక్తితో మిమ్ము సేవించి, మీ చరణామృతము చేత పవిత్రమైన చిత్తము గలవారు సంసారమందుద్భవించిన పాపముల నుండి విడివడి పరమ

కైవల్యస్థితిని పొందెదరు. 15. ఏ నరులు సదా భక్తితో ఈ స్తోత్రమును పఠింతురో, వారి మనస్సు నిశ్చయముగ సద్గురు సాయినాథుని కృపకు పాత్రమగును.

11. కరచరణ కృతం వా క్కాయజం కర్మజం వా
శ్రవణ నయనజం వా మానసం వాఽపరాధమ్
విదితమవిదితం వా సర్వమేతత్ క్షమస్వ
జయజయ కరుణాబ్ధే శ్రీ ప్రభో సాయినాథ॥

శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహరాజ్‌కీ జై!

భావము : జ్ఞానేంద్రియ కర్మేంద్రియ మనో వాక్కులతో తెలిసియు తెలియకయు నాచే చేయబడిన సర్వ అపరాధ ములనూ క్షమించవలసింది, కరుణా సముద్రుడవైన ఓ సాయినాథ ప్రభో! నీకు జయము జయము.

(మధ్యాహ్న హారతి కార్యక్రమము సమాప్తము)

సాయంసంధ్యా ఆరతి

(సాయంకాలం గం॥6-15 లకు ధూపదీప నైవేద్యానంతరము
1 వత్తితో ఆరతి యివ్వవలెను).

1. ఆరతి సాయిబాబా। సౌఖ్యదాతార జీవా। 1
చరణరజతాలి। ద్వావాదాసావిసావ, భక్తాంవిసావా 2
జాళూనియా అనంగ। స్వస్వరూపీరాహేదంగ। 3
ముముక్ష జన దావీ। నిజడోళా శ్రీరంగ ॥డోళా॥ఆ॥ 4
జయ మనీ జైసా భావ। తయా తైసా అనుభవ॥ 5
దావిసి దయాఘనా। ఐసీ తుఝీ హీ మావ
॥తుఝీ॥ ఆ 6
తుమచే నామా ధ్యాతా। హరే సంస్కృతి వ్యధా॥ 7
అగాధ తవ కరణీ। మార్గ దావిసీ అనాథా ॥దావి॥ఆ॥ 8
కలియుగీ అవతార। సగుణ బ్రహ్మ సచార। 9
అవతీర్ణ ఝూలాసే। స్వామీ దత్తదిగంబర ॥ద॥ ఆ॥ 10
అఠాదివసా గురువారీ। భక్త కరీతి వారీ 11
ప్రభుపద పహావయా। భవభయ నివారీ ॥భ॥ఆ॥ 12
మాఝా నిజద్రవ్య ఠేవ। తవ చరణరజ సేవా 13
మాగణే హేచిఆతా। తుహ్మదేవాధిదేవా ॥దే॥ ఆ॥ 14
ఇచ్ఛితా దీనచాతక। నిర్మలతోయ నిజసూఖ॥ 15
పాజావే మాధవాయ। సంభాళ అపుళీభాక అపు॥ ॥ఆ॥ 16
2. శిరిడీ మాఝే పండరపుర - సాయిబాబా రమావర,
బాబా రమావర - సాయిబాబా రమావర 1
శుద్ధ భక్తి చంద్రభాగా - భావ పుండలీక జాగా
పుండలీక జాగా - భావ పుండలీక జాగా 2
యాహో యాహో అవఘే జన - కరూబాబాన్సీ వందన
సాయీసీ వందన కరూ - బాబాన్సీ వందన 3
గణూహ్మణే బాబా సాయీ - దావపావ మాఝే ఆఈ
పావమాఝేఆఈ -దావపావ మాఝే ఆయీ. 4

(కర్పూరము వెలిగించవలెను).

3. ఘాలీన లోటాంగణ, వందీన చరణ, 1
డోల్యాని పాహీన రూప తుఝే, 2
ప్రేమే ఆలింగన ఆనందే పూజీన్, 3
భావే ఓ వాళిన హ్మణే నామా! 4
త్వమేవ మాతా చ పితా త్వమేవ
త్వమేవ బంధుశ్చ సఖా త్వమేవ!
త్వమేవ విద్యా ద్రవిణం త్వమేవ
త్వమేవ సర్వం మమ దేవదేవ। 5
కాయేన వాచా మనసేంద్రియైర్వా
బుద్ధ్యాత్మనా వా ప్రకృతి స్వభావాత్॥
కరోమి యద్యత్సకలం పరస్మై
నారాయణాయేతి సమర్పయామి॥ 6
అచ్యుతం కేశవం రామనారాయణం,
కృష్ణదామోదరం వాసుదేవం హరిం,
శ్రీధరం మాధవం గోపికావల్లభం,
జానకీనాయకం రామచంద్రం భజే॥ 7

4. హరేరామ హరేరామ రామరామ హరేహరే।
హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణకృష్ణ హరేహరే।
హరిః ఓం గురుదేవదత్త

5. అనంతా తులాతే కసేరే స్తవావే
అనంతా తులాతే కసేరే నమావే
అనంతా ముఖాచా శిణే శేషగాతా
నమస్కార సాష్టాంగ శ్రీసాయినాథా ॥ 1
స్మరావే మనీ త్వత్పదా నిత్యభావే
ఉరావే తరీ భక్తి సాఠీ స్వభావే
తరావే జగా తారునీ మాయతాతా ॥న॥ 2
వసే జో సదా దావయా సంతలీలా
దిసే అజ్ఞ లోకా పరీ జో జనాలా
పరీ అంతరీ జ్ఞాన కైవల్యదాతా ॥న॥ 3
భరాలాధలా జన్మ హా మానవాచా
నరపార్థకా సాధనీభూత సాచా
ధరూసాయిప్రేమగళయా అహంతా ॥న॥ 4
ధరావే కరీసాన అల్పజ్ఞ బాలా
కరావే అమ్హాధన్య చుంబోనిగాలా
ముఖీ ఘాల ప్రేమే ఖరా గ్రాస అతా ॥న॥ 5
సురాదీక జ్యాంచ్యా పదా వందితాతీ
శుకాదీక జాతే సమానత్వ దేతీ
ప్రయాగాది తీర్థే పదీ నమ్రహోతా ॥న॥ 6
తుఝ్యా జ్యా పదా పాహలా గోపబాలీ

సదారంగలీ చిత్స్వరూపీ మిళాలీ
కరీ రాసక్రీడా సవే కృష్ణనాథా ॥న॥ 7
తులా మాగతో మాగణే ఏకధ్యావే
కరాజోడితో దీన అత్యంత భావే
భవీ మోహనీరాజ హా తారి అతా
నమస్కార సాష్టాంగ శ్రీసాయినాథా ॥న॥ 8

6. ఐసా యేయిబా! సాయిదిగంబరా!
అక్షయరూప అవతారా! సర్వహీ వ్యాపకతూ। 1
శృతిసారా - అనసూయాఽత్రికుమారా।
మహారాజే ఈబా ॥ఐసా॥ 2
కాశీస్నాన జప ప్రతిదివసీ కొల్హాపుర భిక్షేసీ
నిర్మల నదితుంగా।
జలప్రాసీ। నిద్రామాహుర దేశీ ॥ఐసా॥ 3
ఝోళిలోంబతసే వామకరీ। - త్రిశూలఢమరూధారీ।
భక్తావరద సదా సుఖకారీ - దేశిల ముక్తీచారీ ॥ఐ॥ 4
పాయిపాదుకా జపమాలా। కమండలూ మృగఛాలా
ధారణకరిశీబా। నాగజటా - ముకుటశోభతోమాథా
॥ఐ॥ 5
తత్పర తుఝ్యాయా - జెధ్యానీ - అక్షయత్యాంచే సదనీ
లక్ష్మీవాసకరీ। దినరజనీ - రక్షిసిసంకటవారుని ॥ఐ॥ 6
యాపరిధ్యాన తుఝే - గురురాయా।
దృశ్యకరీ నయనాయా
పూర్ణానంద సుఖే - హీకాయా

లావిసి హరిగుణగాయా 7
ఐసే యేఈబా। సాయిదిగంబరా... మహారాజే ఈబా॥

7. సదా సత్స్వరూపం చిదానందకందం
జగత్సంభవస్థాన సంహార హేతుమ్।
స్వభక్తేచ్ఛయా మానుషం దర్శయంతం,
నమామీశ్వరం సద్గురుం సాయినాథమ్ 1
భవధ్వాంత విధ్వసం మార్తాండమీడ్యం
మనోవాగతీతం మునిర్ ధ్యాన గమ్యమ్॥
జగద్వ్యాపకం నిర్మలం నిర్గుణత్వాం ॥నమామి॥ 2
భవాంబోధి మగ్నార్దితానాం జనానాం
స్వపాదాశ్రితానాం స్వ భక్తి ప్రియాణాం।
సముద్ధారణార్థం కలౌ సంభవంతం ॥నమామి॥ 3
సదానింబవృక్షస్య మూలాధివాసాత్
సుధాస్రావిణం తిక్తమప్య ప్రియంతమ్।
తరుం కల్పవృక్షాధికం సాధయంతం ॥నమామి॥ 4
సదాకల్పవృక్షస్య తస్యాధిమూలే
భవద్భావ బుద్ధ్యా సపర్యాది సేవామ్।
నృణాంకుర్వతాంభుక్తిముక్తి ప్రదంతం ॥నమామి॥ 5
అనేకాశ్రుతాతర్క్యలీలావిలాసైః
సమావిష్కృతేశాన భాస్వత్ప్రభావమ్।
అహంభావహీనం ప్రసన్నాత్మభావమ్ ॥నమామి॥ 6
సతాం విశ్రమారామమేవాభిరామం,
సదాసజ్జనైస్సంస్తుతం సన్నమద్భిః।

జనామోదదం భక్తభద్ర ప్రదంతం ॥నమామి॥ 7
అజన్మాద్యమేకం పరం బ్రహ్మసాక్షాత్
స్వయం సంభవం రామమేవావతీర్ణమ్
భవద్దర్శనాత్సంపునీతః ప్రభోఽహం ॥నమామి॥ 8
శ్రీసాయీశ కృపానిధేఽఖిలనృణాం సర్వార్థసిద్ధిప్రద
యుష్మత్పాదరజః ప్రభావమతులం ధాతాపి వక్తాఽక్షమః
సద్భక్త్యాశ్శరణం కృతాంజలిపుట స్సంప్రాపితోఽస్మిప్రభో
శ్రీమత్సాయి పరేశ పాద కమలానాన్యచ్ఛరణ్యంమమ॥ 9
సాయిరూపధర రాఘవోత్తమం
భక్తకామ విభుధద్రుమం ప్రభుమ్।
మాయయోపహత చిత్తశుద్ధయే
చింతయామ్యహమహర్నిశం ముదా॥ 10
శరత్సుధాంశ ప్రతిమ ప్రకాశం
కృపాతపత్రం తవ సాయినాథ।
త్వదీయ పాదాబ్జ సమాశ్రితానాం
స్వచ్ఛాయయా తాపమపాకరోతు॥ 11
ఉపాసనా దైవత సాయినాథ।
స్తవై ర్మయోపాసని నాస్తుత్వస్తమ్।
రమేన్మనోమే తవపాద యుగ్మే
భృంగో యదాబ్జే మకరంద లుబ్ధః॥ 12
అనేకజన్మార్జిత పాప సంక్షయో
భవేద్భవత్పాద సరోజ దర్శనాత్।
క్షమస్వ సర్వానపరాధ పుంజకాన్,
ప్రసీద సాయీశ సద్గురో దయానిధే॥ 13

శ్రీసాయినాథ చరణామృత పూర్ణచిత్తా
స్తత్పాద సేవనరతా స్సతతంచ భక్త్యా ।
సంసార జన్య దురితౌఘ వినిర్గతాస్తే
కైవల్యధామ పరమం సమవాప్నువంతి ॥ 14

స్తోత్రమేతత్పఠేద్భక్త్యా, యోనర స్తన్మనాస్సదా ।
సద్గురో స్సాయినాథస్య కృపాపాత్రం భవేద్ధ్రువం ॥ 15

8. రుసో మమ ప్రియాంబికా, మజవరీ పితాహీ రుసో
రుసో మమ ప్రియాంగనా ప్రియసుతాత్మజాహీ రుసో
రుసో భగిని బంధుహీ, శ్వశుర సాసుబాయి రుసో
న దత్తగురు సాయి మా మజవరీ కధీహీ రుసో 1

పుసోన సునబాయి త్యా, మజ న భాతృజాయా పుసో
పుసోన ప్రియసోయరే ! ప్రియ సగే న జ్ఞాతీ పుసో
పుసో సుహృద నాసఖా, స్వజన నాప్తబంధూ పుసో
పరీ న గురు సాయి మా మజవరీ కధీహీ రుసో 2

పుసోన అబలా ములే తరుణ వృద్ధహీ నా పుసో
పుసో న గురుధాకుటే, మజ న ధోర సానే పుసో
పుసో న చ భలే బురే సుజన సాధుహీ నా పుసో
పరీ న గురు సాయి మా మజవరీ కధీహీ రుసో 3

రుసో చతుర తత్త్వవిత్, విబుధ ప్రాజ్ఞ జ్ఞానీరుసో
రుసోహి విదుషీ స్త్రియా, కుశల పండితాహీ రుసో
రుసో మహిపతీ యతీ, భజక తాపసీహీ రుసో
న దత్తగురు సాయి మా మజవరీ కధీహీ రుసో 4

రుసో కవి ఋషీ మునీ అనఘ సిద్ధయోగీ రుసో
రుసో హి గృహదేవతా ని కులగ్రామ దేవీ రుసో
రుసో ఖల పిశాచ్ఛహీ మలిన ఢాకినీ హీ రుసో
న దత్తగురు సాయి మా మజవరీ కధీహీ రుసో 5

రుసో మృగ ఖగ కృమీ అఖిల జీవజంతూ రుసో
రుసో విటప ప్రస్తరా, అచల ఆపగాబ్ధీ రుసో
రుసో ఖ పవనాగ్ని వార్, అవని పంచతత్త్వే రుసో
న దత్తగురు సాయి మా మజవరీ కధీహీ రుసో 6

రుసో విమల కిన్నరా, అమల యక్షిణీహీ రుసో
రుసో శశి ఖగాధిహీ, గగని తారకాహీ రుసో
రుసో అమరరాజహీ అదయ ధర్మరాజా రుసో
న దత్తగురు సాయి మా మజవరీ కధీహీ రుసో 7

రుసో మన సరస్వతీ, చపలచిత్త తేహీ రుసో
రుసో వపు దిశాఖిలా, కఠిన కాల తోహీ రుసో
రుసో సకల విశ్వహీ మయితు బ్రహ్మగోలం రుసో
న దత్తగురు సాయి మా మజవరీ కధీహీ రుసో 8

విమూఢ హ్మణునీ హసో, మజ న మత్సరాహీఢసో
పదాభిరుచి ఉల్హాసో, జనన కర్దమీ నా ఫసో
నా దుర్గ ధృతిచా ధసో అశివభావ మాగే ఖసో
ప్రపంచ మన హేరుసో దృఢ విరక్తి చిత్తీ ఠసో 9

కుణాచిహీఘృణా నసో న చ స్పృహా కశాచీ అసో
సదైవ హృదయీ వసో మనసి ధ్యాని సాయి వసో

పదీప్రణయి వోరసో, నిఖిల దృశ్య బాబా దిసో
న దత్తగురు సాయి మా, ఉపరియాచనేలా రుసో 10

భావం : 1. నాతల్లి, తండ్రి, భార్య, బిడ్డలు, తోబుట్టువులు, బంధువులు నాపై అలిగిన అలుగుగాక! ఓ సాయినాథా, దత్తగురూ, మీరుమాత్రము నాపై అలుగవద్దు. 2. నా కోడలు, వదిన, ప్రియబంధువులు, స్వజనులు, సఖులు, మిత్రులు, ఆప్తులు నాగురించి ఆలోచింపకపోయినా సరే! ఓ సాయినాథా! దత్తగురూ, మీరు మాత్రము నాపై అలుగవద్దు. 3. స్త్రీలు, బాలకులు, తరుణులు, వృద్ధులు, పెద్దలు, పిన్నలు, మంచివారు, చెడ్డవారు, సజ్జనులు, మరియు సాధువులు నాగురించి ఆలోచించకపోయిననూ, ఓ సాయినాథా దత్త గురూ, మీరు మాత్రము నాపై అలుగవద్దు. 4. చతురులైన తత్త్వవేత్తలు, పండితులు, బుద్ధిమంతులు, జ్ఞానులు, విదుషీ మణులు, కుశలులైన పండితులు, రాజులు, సన్యాసులు. భక్తులైన తపస్వులు, నాపై అలిగినను, ఓ సాయినాథా దత్త గురూ! మీరు మాత్రం నాపై అలుగకుము. 5. కవులు, ఋషులు, మునులు, నిష్పాపులైన సిద్ధులు, యోగులు, గృహ, కుల, గ్రామ, దేవతలు, దుష్టభూతములు, పిశాచములు, క్షుద్రములైన ఢాకినులు నాపై అలిగిననూ, కన్నతల్లివంటి ఓ సాయినాథా, దత్తగురూ! మీరుమాత్రం నాపై అలుగకుడు. 6. పశు, పక్షి, కీటకాది జంతువులు, వృక్షములు, పాషాణ పర్వతములు, నదులు, సముద్రములు, పంచభూతములు నాపై అలిగినను ఓ సాయినాథా, దత్తగురూ! మీరుమాత్రము

నాపై అలుగకుడు. 7. పరిశుద్ధులైన యక్ష కిన్నరులు, చంద్రసూర్యాది నవగ్రహములు, తారకలు, దేవేంద్రుడు నిర్దయుడైన యమధర్మరాజు నాపై అలిగినను, ఓ సాయినాథా, దత్తగురూ! మీరు మాత్రము నాపై అలుగకుడు. 8. మనస్సు, వాక్కు, చపలమైన చిత్తము, శరీరము, సమస్తదిక్కులు, కఠినమైన కాలము, సమస్త ప్రపంచము ముల్లోకములు నాపై అలిగినను, ఓ సాయినాథా, దత్తగురూ! మీరు మాత్రము నాపై అలుగకుడు. 9. నేను మూర్ఖుడనని అందరూ నవ్వినను, మత్సరమను సర్పము నన్ను కాటు వేసినను, గురు పాదములయందు ప్రీతి నాకెల్లప్పుడు ఉండుగాక! సంసారమను బురదలో నేను చిక్కకుందునుగాక: నా ధైర్యమను కోట అభేద్యముగా నుండుగాక! అశుభ తలంపులు నాకు కలగకుండుగాక; ప్రాపంచిక విషయములందు నా మనస్సు చిక్కుకొనక, దృఢ విరక్తియందు నిలచుగాక! 10. ఎవ్వరి యెడలా ద్వేషము, దేనియందూ కోరికలేని నా హృదయమందు సాయినాథుని ధ్యానము జరుగుగాక! గురుపాదములపై భక్తి స్థిరముగా నుండుగాక! జగమంతయు శ్రీ సాయి రూపముగా గోచరించుగాక! ఓ దత్తగురు, సాయిమాతా! నాపై అలుగక ఇట్టి భిక్ష పెట్టుడు.

7. హరిః ఓం యజ్ఞేన యజ్ఞమయజంత దేవాస్తానిధర్మాణి
ప్రథమాన్యాసన్। తేహనాకం మహిమానః స్సచంత
యత్రపూర్వే సాధ్యాస్సంతి దేవాః।
ఓం రాజాధిరాజాయ ప్రసహ్యసాహినే।

నమోనయంవై శ్రవణాయ కుర్మహే।
సమే కామాన్ కామకామాయ మహ్యం।
కామేశ్వరో వై శ్రవణో దదాతు।
కుబేరాయ వై శ్రవణాయ, మహారాజాయ నమః
ఓం స్వస్తి సామ్రాజ్యం భోజ్యం
స్వారాజ్యం వైరాజ్యం పారమేష్ట్యం రాజ్యం
మహారాజ్యమాధిపత్యమయం సమంతపర్యా।
ఈశ్యా స్సార్వభౌమ స్సార్వాయుష ఆన్
తాదాపధార్థాత్ పృధివ్యై సముద్రనపర్యంతాయా।
ఏకరాళ్ళితి తదేష్యేష శ్లోకోఽభిగీతో మరుతః
పరివేష్టారో మరుత్తస్యావసన్ గృహే।
ఆవిక్షితస్య కామప్రేల్ విశ్వేదేవాః సభాసద

శ్రీ నారాయణ వాసుదేవ
సచ్చిదానంద సద్గురు సాయినాథ్
మహరాజ్‌కీ జై!

10. కరచరణకృతంవా క్కాయజం కర్మజంవా
శ్రవణ నయనజం వా మానసం వాఽపరాధమ్!
విదితమవిదితం వా సర్వమేతత్ క్షమస్వ
జయజయ కరుణాబ్ధే శ్రీ ప్రభో సాయినాథ॥

శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ మహరాజ్‌కీ జై!

✪✪✪

శేజ్ ఆరతి

(రాత్రి 10 గం॥లకు ధూపదీప నైవేద్యాలర్పించి
5 వత్తులతో ఆరతి యివ్వాలి)

1. ఓవాళూ ఆరతీ మాఝ్యా సద్గురునాథా॥ మాఝూసాయి
నాథా॥ పాంచాహీ తత్వాంచా దీప-లావిలా ఆతా॥ 2
నిరాకరాచీ స్థితికై సీ ఆకారా ఆలీ॥బాబా ఆకారా॥ 3
సర్వాఘటీ భరూని ఉరలీ-సాయిమావులీ ॥ఓవాళూ॥ 4
రజతమసత్త్వతిఘేబాబామాయాప్రసవలీ
॥బాబామా॥ 5
మాయేచియా పోటీ కైసీ-మాయా ఉద్భవలీ
॥ఓవాళూ॥ 6
సప్తసాగరీ కైసా బాబాఖేల్ మాండీలా ॥బాబాఖే॥ 7
ఖేళూనియా ఖేల్ అవఘా-విస్తారకేలా ॥ఓవాళూ॥ 8
బ్రహ్మాండాచీ రచనాకైసీ దాఖవిలీ డోలా ॥బాబాదా॥ 9
తుకాహ్మణే మాఝూ స్వామీ-కృపాళూ భోళా
॥ఓవాళూ॥ 10

1. ఓ నా సద్గురునాథా! సాయినాథా! మీకు ఆరతి. 2. పంచ తత్త్వాలనే దీపాలుగా (మీకు ఆరతి) తిప్పుతున్నాను. 3. నిరాకారమైనస్థితి ఆకారమెలా పొందినది. 4. సర్వమూ వ్యాపించి, యింకనూ సాయి తల్లిగా శేషించి యున్నారు. 5. రజస్సు, తమస్సు, సత్త్వము అనే గుణాలు మాయనుండి ఉద్భవించాయి. (కాని) ఆ మాయయొక్క పొట్ట (గర్భం)

నుండి (మరొక) మాయ ఎలా ఉద్భవించింది? 6. సప్తసాగరములనూ మీరు క్రీడారంగంగా ఎలా చేసుకున్నారు? అలా ఆడుతూ మీ ఆట (లీల)ను విస్తరింప చేసుకున్నారు? అలా ఆడుతూ మీ ఆట(లీల)ను విస్తరింప చేసుకున్నారు. 7. ఈ బ్రహ్మాండముయొక్క రచన (సృష్టి ఎలా మాకు కన్పింపచేసారు?) 8. నాస్వామి కృపాళువు, కపటము లేనివాడు (భోళా) అని తుకారాము కీర్తించాడు.

2. లోపలే జ్ఞాన జగీ। హితనేణలీ కోణీ 1
అవతార పాండురంగ। నామతేవిలేజ్ఞానీ 2
ఆరతీ జ్ఞానరాజా। మహాకైవల్యతేజా 3
సేవితీ సాధుసంతా। మనువేధలా మాఝా ॥ఆ-జ్ఞా॥ 4
కనకాచే తాటకరీ। ఉభ్యాగోపికనారీ 5
నారద తుంబరహో। సామగాయన కరీ ॥ఆ-జ్ఞా॥ 6
ప్రగట గుహ్యాబోలే। విశ్వబ్రహ్మాచి కేలే 7
రామజనార్దనీ। సాయి మస్తక తేవిలే ॥ఆ-జ్ఞా॥ 8

భావము : ఈ జగత్తులో జ్ఞానం లోపించింది. ఎవరూ తమ హితం తెలుసుకోలేకున్నారు. 2. (అందువలన పాండురంగడు అవతరించారు; ఆయనకే 'జ్ఞాని' (జ్ఞానేశ్వర మహారాజు)యని నామదేవుడు పేరు పెట్టాడు. 3. (అటువంటి) ఓ జ్ఞానేశ్వర మహారాజా, ఓ కైవల్యతేజా (మీకు) ఆరతి. సాధుసంతులు (మిమ్ము) సేవిస్తున్నారు, నా మనస్సు మీపట్ల ఆకర్షింపబడు తున్నది. 5. ఇద్దరు గోప స్త్రీలు చేతబంగారు (ఆరతి) పళ్ళెములు పట్టుకొని నిలచారు. 6. నారద తుంబురులు

సామగానం చేస్తున్నారు. 7. గుహ్యమైన బ్రహ్మ స్వరూపాన్ని మీరు (మీరూపంలో) యీ విశ్వానికి ప్రకటం చేసారు. 8. రామజనార్దనస్వామి మీ పాదాలపై శిరసునంచి నమస్కరించుచున్నాడు.

3. ఆరతి తుకారామ। స్వామి సద్గురుధామా 1
సచ్చిదానందమూర్తీ। పాయదాఖవి ఆహ్మా ॥ఆ-తు॥ 2
రాఘవే సాగరాంత। జైసే పాషాణ తారిలే
తైసే తుకో బాచే। అభంగ రక్షిలే ॥ఆ-తు॥ 4
తూకిత తులనేసీ। బ్రహ్మాతుకాసి ఆలే 5
హ్మణోని రామేశ్వరే। చరణీ మస్తకతేవిలే ॥ఆ-తు॥ 6

భావము : 1. తుకారామా (మీకు) ఆరతి-స్వామి సద్గురు ధామమా! 2. ఓ సచ్చిదానందమూర్తి! నాకు మీ పాద దర్శనమివ్వండి. 3. రాఘవుడు (రాముడు) ఎలా పాషాణాలను (రాళ్ళను) సముద్రంపై తేలేలా చేశారో, 4. అలానే తుకారాముని అభంగములనుగూడ చేసి రక్షించారు. 5. ఆయన మహిమలను తూచిచూస్తే తుకారాము బ్రహ్మమే (అవుతారు). 6. అందుకే ఆయన పాదాల ముందు రామేశ్వరుడే తలవంచాడు.

4. (చరణములలో చివరి వాక్యము తప్ప మిగిలినవి రెండుసార్లు పాడవలెను).

జైజై సాయినాథ ఆతా పహుడావే మందిరీ హో 1
ఆళవితో సప్రేమే తుజలా - ఆరతి ఘేవునికరీహో
జైజై 2

రంజవిసీ తూ మధుర బోలునీ -
మాయ జశీ నిజములా హో 3
భోగిసి వ్యాధీ తూచ హరునియా
నిజసేవక దుఃఖాలా హో 4
ధావుని భక్తవ్యసన హరిసీ - దర్శనదేశీత్యాలా హో 5
ఝాలే అసతిల కష్ట అతీశయా తుమచే -
యాదేహోలా హో ॥జై॥ 6(1)
క్షమా శయన సుందర హీ శోభా -
సుమన శేజ త్యా వరీ హో 7
ఘ్యావీ థోడీ భక్త జనాంచీ। పూజ అర్చాకరీ హో 8
ఓవాళితో పంచ ప్రాణ। జ్యోతి సుమతీ కరీ హో 9
సేవా కింకర భక్త ప్రీతీ। అత్తర పరిమళవారి హో
॥జై॥ 10 (2)
సోడుని జాయా దుఃఖవాటతే॥
సాయి త్వచ్చరణాసీ హో॥ 11
ఆజ్ఞేస్తవహోఅసీప్రసాద। ఘేవునినిజసదనాసీ హో 12
జాతో అతాయేవుపునరపి। త్వచ్చరణాచేపాశీహో 13
ఉఠవూ తుజలా సాయిమాఉలే -
నిజహిత సాధాయా సిహో ॥జైజై॥ 14 (3)

భావము: 1. సాయినాథా! మీకు జయము జయము. మీరు మందిరంలో పవ్వళించండి. 2. హృదయపూర్వకమైన ప్రేమతో మీకు యిచ్చే ఆరతి గైకొనండి. 3. తల్లి స్వంత బిడ్డవలె (మీరు) మధురమైన మాటలతో మమ్మల్ని

రంజింపజేస్తారు. 4. మీ నిజసేవకుల వ్యాధులు హరించి, వారి దుఃఖాలను మీరే అనుభవిస్తారు. 5. పరుగునవచ్చి భక్తుల కష్టాలు హరించి (వారికి) మీరు దర్శనమిస్తారు. 6. అసలు కష్టాల అతిశయమంతా మీ దేహానిదే. 7. క్షయమనే పూలతో అమర్చబడి, సుందరశోభ గల్గియున్న శయనం (ప్రక్క)పైన వుండండి. 8. మిమ్ము కొలచే భక్తులను (మీకు) పూజ మోాన సేవలు చేయ నివ్వండి. 9. పంచ ప్రాణములనే వత్తులకు సుమతియనే జ్యోతిని వెల్గించాను. 10. (మీ) సేవచేసే కింకరులము, భక్తులము అయిన మేమర్పించే భక్తియే అత్తరు పరిమళము. 11. సాయీ! మీ పాదాలను విడచి యింటికి వెళ్ళాలంటే మాకు దుఃఖం కల్గుతోంది. 12. మేమిప్పుడు మీ ఆజ్ఞమేరకు మీ ఆశీస్సులు, ప్రసాదము తీసుకొని మాయిళ్ళకు వెడతాము. 13. (ఇప్పుడు) వెళ్ళినా, మేము మరలావచ్చి మీ పాదాలవద్ద చేరుతాము. 14. సాయి తల్లీ! మిమ్ముల్ని నిద్ర మేల్కొల్పి మాహితం సాధించు కొంటాము.

5. ఆతాస్వామీ సుఖేనిద్రా కరా అవధూతా ॥ బాబా
కరా సాయినాథా! 1
చిన్మయ నిజసుఖధామ జా పునిపహుండా ఏకాంతా 2
వైరాగ్యాచా కుంచ ఘే ఉని చౌక ఝూడిలా।
బాబా చౌక ఝూడిలా!। 3
తయావరీ సుప్రేమేచా శిడకావాదిధలా ॥ఆతా॥ 4
పాయఘడ్యాఘతల్యాసుందరనవవిధాభక్తి ॥బాబానవ॥ 5

జ్ఞానాంచ్యా సమయా లావుని ఉజలళ్యాజ్యోతి॥ఆతా॥ 6
భావార్థాచా మంచక హృదయాకాశీ టాంగిలా
॥బాబాకాశీ టాంగిలా॥ 7
మనాచి సుమనే కరునీ కేలే బాబా శేజేలా ॥ఆతా॥ 8
ఏద్వైతాచే కపాటలావుని ఏకత్రకేలే ॥బాబా ఏక॥ 9
దుర్బుద్ధీంచ్యా గాంఠీ సోడునిపడదేసోడిలే ॥ఆతా॥ 10
అశాతృష్ణా కల్పనేచా సోడుని గలబలా॥
॥బాబా సోడుని గలబలా॥ 11
దయా క్షమా శాంతి దాసీ ఉభ్యా సేవేలా॥ ॥ఆతా॥
అలక్ష్య ఉన్మని ఘే ఉని బాబా నాజుకదుశ్శాలా॥
॥బాబా నాజుక దుశ్శాలా॥ 12
నిరంజన సద్గురు స్వామీ నిజవిలే శేజేలా ॥ఆతా॥ 13

భావము : 1. స్వామీ, అవధూతా! ఇక మీరు సుఖంగా నిద్రపోండి; బాబా, సాయినాథా, సుఖంగా నిద్రపోండి! 2. చిన్మయమైన నిజ (ఆత్మ) సుఖదామానికి వెళ్ళి ఏకాంతంగా పడుకోండి. 3. వైరాగ్యమనే చీపురు తీసుకొని (మీబాట) చిమ్మాము. 4. దానిపై సుప్రేమయే (నీరుగా) చల్లాము. 5. (దానిపై) నవవిధ భక్తియనే సుందరమైన వస్త్రము పరచాము. 6. జ్ఞానమనే ప్రమిద తెచ్చి జ్యోతి వెల్గించాము. 7. భక్తియనే మంచమును (నా) హృదయాకాశంలో వేసాను. 8. మనస్సు అనే పూవును మీ శయ్య (పడక)గా చేసాను. 9. ద్వైతమనే (రెండు తలుపుల) ద్వారాన్ని (మూసి) ఒకటిగా చేసాను. 10. దుర్బుద్ధియనే గుణం విడచి, తెరవేసాను.

11. ఆశాతృష్ణలన్న కల్పనల గలభా విడచి, 12. దయ, క్షమ శాంతులనే దాసీలు (అక్కడ నిలచి) మీకు సేవలు చేస్తారు. 13. (అన్యము లన్నింటినీ) అలక్ష్యంచేసి, ఉన్మని (ధ్యానము)యనే శాలువ తీసుకొని, 14. నిరంజనుడవైన ఓ సద్గురుస్వామీ! ప్రక్కమీద శయనించండి.

6. పాహే ప్రసాదా చీవాట। ద్యావేదు ఒనియూ తాటా
శేషాఘే ఉనిజాఈన। తుమచే ఝూలియా భోజన
ఝాలో ఆతా ఏకసవా। తుహ్మ అళంవావో దేవా
తుకాహ్మణే అతాచిత్త కరునీ రాహిలో నిశ్చిత్
7. పావలా ప్రసాద ఆతా విఠోనిజవా
అపులాతో శ్రమ కళో యేతసేభావే
ఆతాస్వామి సుఖే నిద్రాకరా గోపాలా సాయిదయాళా
పురలే మనోరథ జాతో అపులే స్థళా 2
తుహ్మాసీ జాగవూ ఆహ్మ ఆపుల్యా చాడా
శుభశుభ కర్మేదోష హరావయా పీడా ॥ఆతా॥ 3
తుకాహ్మణే ధిధలే ఉచ్ఛిష్టాచే భోజన్
నాహి నివడిలే ఆహ్మ అపుల్యాభిన్న ॥ఆతా॥ 4

శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహరాజ్‌కీ జై!

గురుదేవదత్త!

భావము : 1. విఠలా! మీ ప్రసాదము లభించినది. ఆలోచించగా మీ శ్రమయంతయు మాకర్థమైనవి. దయాళుడవైన ఓ సాయీ! 2. సుఖముగా నిద్రించుము. మనోరథములు ఈడేరినవి. మేము యిండ్లకు వెళ్ళెదము.

3.మా కష్టములను విన్నవించుకొనుటకై నిన్ను లేపుదుము. శుభాశుభ కర్మదోష పీడా పరిహారము గావించుకొందుము.
4. మీపై యితర భావమునుంచక మాలో ఒకనిగా భావించితిమి. మీ ఉచ్ఛిష్టభోజనము ప్రసాదముగ లభించినందులకు ధన్యులమైతిమి.

✪✪✪

భజనలు

గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః ।
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవేనమః ॥

1. శ్రీ గణనాథా గజాననా! హేరంబ గజాననా!
గౌరీనందన గజాననా! పశుపతి నందన గజాననా!
॥శ్రీ గణ॥
సిద్ధివినాయక గజాననా! పార్వతితనయా కృపాననా!
పరమనిరంజననగజాననా! పరమనిరంజనకృపాననా!
॥శ్రీ గణ॥

2. మానస భజరే గురుచరణం- దుస్తర భవసాగర తరణం
గురుమహరాజ్ గురు జైజై - సాయినాథ సద్గురు జైజై !

3. గురుదేవదత్త సాయిరాం!
సాయిరాం జయ సాయిరాం !
సాయిరాం జయ సాయిరాం !
సాయిరాం జయ సాయిరాం !
ప్రేమ స్వరూపా సాయిరాం !
కరుణాసాగర సాయీరాం!
ఆపద్బాంధవ సాయీరాం !
అనాథరక్షక సాయీరాం ॥గురు॥
సజ్జన సన్నుత సాయీరాం !
మునిజన వందిత సాయీరాం !
సాధుస్వరూపా సాయీరాం !
సకలదేవతా సాయీరాం !

యోగస్వరూపా సాయీరాం !
జ్ఞాన ప్రదాతా సాయీరాం !
ఆత్మస్వరూపా సాయీరాం !
నిఖిలాధారా సాయీరాం ॥గురు॥
శిరిడీవాసా సాయీరాం !
ద్వారక నిలయా సాయీరాం !
గురుదేవదత్తా సాయీరాం !
ముక్తి ప్రదాతా సాయీరాం ॥గురు॥

4. అరుణాచల శివ అరుణాచల శివ
అరుణాచల శివ అరుణశివోం (రెండుసార్లు)

5. ఓం నమశ్శివాయ ! ఓం నమశ్శివాయ !
ఓం నమశ్శివాయ శివాయనమ ఓం ; (రెండుసార్లు)
తరువాత అరుణాచల... గురుదేవ... మానసభజరే...
పాడవలెను.

6. గురుదత్త దిగంబర తవ శరణం దత్త -
దత్తదిగంబర తవ శరణం
అత్రిసుత అనసూయనందన -
యోగిరాజ గురు తవ శరణం ॥గురు॥
గోరఖ గర్వ వినాశదత్త -
అవధూత నిరంజన తవ శరణం ॥గురు॥
కార్తవీర్య భుక్తిముక్తి ప్రద -
పింగళ పూజిత తవ శరణం ॥గురు॥

శ్రీపాద శ్రీవల్లభ యతివర -
నృసింహ సరస్వతి తవ శరణం ॥గురు॥
నారాయణ భైరవ మాణిక్యప్రభు -
రంగావతార గురు తవ శరణం ॥గురు॥
ఏకనాథ జనార్ధనస్వామి -
అక్కలకోట గురు తవశరణం ॥గురు॥
హీనదీన తారక పురుషోత్తమ -
వాసుదేవ గురు తవ శరణం ॥గురు॥
పూర్ణపరాత్పర సగుణ గుణేశ్వర -
సాయినాథ గురు తవ శరణం ॥గురు॥

శ్రీ సాయినాథ మంగళ హారతి

శిష్యప్రియ। భజన ప్రియ సాంగత్యము
మనోవాంఛ లీడేర్చే బృందావనము;
నీలీలా చింతనమే మధురమధురము;
లీలా మానుష విగ్రహా నీరాజనము;
సర్వజీవ స్వరూపా నీకు మంగళం;
నామరూప వర్జితా నీకు మంగళం;
సర్వజీవ పోషకా నీకు మంగళం;
సదాచార విగ్రహా నీకు మంగళం.

1. స్వామి సాయినాథాయ శిరిడీక్షేత్రవాసాయ
మామకాభీష్టదాయ మహిత మంగళం.

2. లోకనాథాయ భక్తలోక సంరక్షకాయ
నాగలోక స్తుత్యాయ నవ్యమంగళం ॥స్వామి॥

3. భక్తబృంద వందితాయ బ్రహ్మస్వరూపాయ
ముక్తిమార్గ బోధకాయ పూజ్యమంగళం ॥స్వామి॥

4. సత్యతత్వ బోధకాయ సాధువేషాయ తే
నిత్యమంగళదాయకాయ నిత్యమంగళం ॥స్వామి॥